
# ఎన్నికల కలలు ఎన్ని కలకలలు



## స్వామి చిత్రకంద

**1984** డిసెంబర్ ఎన్నికలు...
**4891** డిసెంబర్ ఎన్నికలు...

నాటికీ నేటికీ భారత దేశ చరిత్రలో ఎంత వ్యత్యాసం!

తిండీ, వసతీ కొరత తీరింది.

చాలా మంది జనం ఆస్పత్రుల్లోనే వుంటూ, అక్కడే తింటూ, అక్కడే నిద్ర పోతున్నారు.

జనాభా పెరుగుదల అరికట్టబడింది.

విష వాయువులు మనుషుల్ని వాసన చూస్తున్నాయి. రైళ్ళు నీళ్ళలోకి, నీళ్ళు వూళ్ళల్లోకి పరుగెడుతున్నాయి. కరచలనాలు చేసుకునే ఆచారం పోయింది. 'ఖడ్గ చలనం' వచ్చింది.

అంచేత.

మరణాలే గాని-జననాలు లేవు.

అసెంబ్లీలూ, జిల్లా పరిషత్తులూ, ఎగువ సభలూ, దిగువ సభలూ లేవు. ఇప్పుడున్నది ఒక్కటే ఒక్కటి దేశసభ.

రాజ్యాంగాన్ని మార్చిమార్చి ప్రతి మనిషికీ ఓటు యివ్వబడింది. ఆ ఓటు వున్న వాడు దేశసభ సభ్యుడు అవుతాడు - అతడు రెండో ఓటు సంపాదించగలిగితే, ప్రధాని-అతనే దేశానికి సార్వభౌముడు అవుతాడు.

కాని—

ఆ రెండో ఓటును ఇచ్చేవాడుగాని, అమ్మే వాడుగాని దేశంలో లేడు. దేశంలో ధనానికి విలువపడిపోయింది.

దేశం మొత్తంలో వున్నది 5555 మంది మనుషులే. ఆడా, మగా అంతా కలిసి.

వీరంతా తమ చేతిలో తమ ఓటు పత్రం పట్టుకుని, మరో ఓటు కోసం తెగ తిరుగుతున్నారు.

"నీ ఓటు నాకే" అంటున్నారు.

"కాదు, నీ ఓటే నాకు. నా ఓటూ నాకే" అంటున్నారు ఎదటవారు. కాని, ఎవరూ ఎదటవాడికి ఇవ్వడం లేదు.

# సుభాషితాలు

ప్రేమ పుష్పం లాంటిది
పెళ్ళి పండు లాంటిది

* * *

ప్రేమ బావి లాంటిది
నీళ్ళు తోడి తాగడానికి మంచిది
కాని అందులో దూకడానికి మంచిదికాదు.

—అనానిమస్

* * *

సంపదకై పెళ్ళి చేసుకొనేవాడు
స్వాతంత్ర్యాన్ని కోల్పోతాడు.

—జార్జ్ హెర్‌బర్ట్

* * *

ప్రేమ పెళ్ళికి పునాది
పెళ్ళి ప్రేమకు సమాధి.

—రష్యన్ సామెత

* * *

మనసుకు వేయి కళ్ళు
ఆత్మకు ఒకేకన్ను.

* * *

ప్రేమించే హృదయం యెప్పుడూ
యవ్వనంలో ఉంటుంది.

—అనానిమస్

* * *

ప్రేమించేవాడు బంటు
ప్రేమించబడేవాడు రాజు

—అనానిమస్

* * *

ప్రేమ ప్రతిరోజు ఎన్నో చిత్రాలు
చేస్తున్నది; బలవంతులను
బలహీనులు చేయడం
బలహీనులను బలవంతులను
చేయడం. మూర్ఖులను జ్ఞానులుగాను
జ్ఞానులను మూర్ఖులుగాను చేస్తోంది.
ఒక్కమాటలో చెప్పాలంటే
అన్నిటిని తలక్రిందులు చేస్తోంది

—మార్గరైట్ డివాలిస్

* * *

ప్రేమ నిస్వార్థమైనది
పెళ్ళి స్వార్థముతో కూడింది.

—రష్యన్ సామెత

సేకరణ :

సంధ్యావందనం రామచంద్రరావు
హైదరాబాద్

ఏక పార్టీ ప్రభుత్వాలూ. బహు పార్టీ ప్రభుత్వాలు రావడానికి వీల్లేదు. ఏకసభ్య ప్రభుత్వాలు. బహు అసభ్య ప్రభుత్వాలు రావు. కప్పల తక్కెడ ప్రభుత్వం లేదు. సభ్యుల పార్టీ ఫిరాయింపుల్లేవు. కొనుగోళ్ళు. అమ్మకగోళ్ళులేవు. అదీ నీతి. అదీ రాజనీతి.

రాజధాని భవనం కోలాహలంగా వుంది.

కానీ—ఒకే ఒక వ్యక్తి మాత్రం రాజధాని భవనం మీద పడుకుని వున్నాడు. నిద్ర పోవడం లేదు. ఎడంకాలు సగం చాపాడు. దానిమీద కుడికాలు వేశాడు. చేతులు మడిచి పాగా వున్న తలకింద పెట్టుకుని పడుకున్నాడు. లంక పుగాకు చుట్ట కాలుస్తున్నాడు. తృప్తిగా పొగ పీలుస్తున్నాడు. చాలా నిశ్చింతగా వున్నాడు. నోట్లో వున్న చుట్ట తాలూకు పొగను పూర్ధ్వలోకాలకు పంపుతున్నాడు

5555 మందీ ఒక్కసారిగా అతన్ని చూశారు. కాస్త ముందూ వెనకగా అంతా అతన్ని గుర్తుపట్టారు. అతనే ఆ ఢిల్లే ని ఓటరు. సందేహం లేదు. అంతా అతని దగ్గరకు పరుగెత్తారు. చేతులెత్తి మొక్కారు.

తమ తమ ఎన్నికల 'ప్ర' నాలికను చాపారు. ఒకటే మాటలు గబగబ బయటకు వచ్చాయి - గోలగా వినబడుతున్నా. దగ్గరలో మాట్లాడుతున్నట్టుగా అక్షరాలు స్పష్టంగా వున్నాయి.

"దిగు బాబూ! అది నీ చోటు కాదు నీచోటు మీ ఊళ్ళో చెరువుగట్టునున్న రావిచెట్టు కింద-ఈ చోటు మాది. మా తాతగారి ముల్లె లోపల కుర్చీ మా అమ్మగారి ఇల్లు-మాకు ఇల్లులేదు. తల్లి లేనివాడిని తండ్రి లేనివాడిని చేస్తున్న ఉద్యోగం మానేసినవాణ్ణి నా అనే వాళ్ళులేరు-"

అతన్ని వెనక్కి తోసి ఓ ముసలాయన వచ్చాడు

"ప్రధానిక్కావలసిన అర్హత లేం వున్నాయి వీడికి?

వీడు నాకు బాగా తెలుసు. తాత ఒళ్ళో కూచుని బట్టలు పాడుచేసిన బడుద్ధాయి. నా కళ్ళ ముందు పుట్టిన వీడు నన్ను కాదని నా కళ్ళ ముందే ప్రధాని అవుతాడా? ఓ ప్రధాని ఎంత అర్జంటుగా కావల్సివచ్చినా. సీనియర్ ప్రధాన్ని నేను ఖాళీగా వున్నానుగా? ఒక్కమాట చెప్పొచ్చుగా? బటన్ నొక్కితే. విడియోలో కనబడి మాట్లాడే వాణ్ణిగా? నన్నెంతా మర్చిపోతున్నారు. నేను మాత్రం నన్ను మర్చిపోను. వాడు వయసులో వున్నాడు. ఈ తరంలో కాపోతే వచ్చేతరంలో ప్రధాని అవ్వచ్చు. బోలెడు టైముంది. అంచేత నువ్వు నాకు ఓకెయ్. అటు చూడకు. మనం మనం ఒకటి.

"వెయ్యకు.. వెయ్యకు.. ఆయనకన్న ముసలాణ్ణి నేను. ఆయనకన్న ఏంటి- ఈ దేశంలో అందరికన్నా ముసలాణ్ణి - ఇంకొక్కసారి ఎక్కనీ చాలు-మళ్ళీ అడగను (వెనకట్లా దిగితేగా?) ఎన్నిసార్లు నించి అడుగుతున్నాను? . ప్లీజ్.

ఇంతలో మరో గొంతు వినబడింది. అదీ ముసలిగొంతే-

"గాంధీ తెచ్చిన స్వరాజ్యం. గాంధీ మెచ్చిన వాళ్ళకే దక్కాలి. నేను ఎన్ని దేశసభల్లో వున్నాను? నేను లేని దేశసభ వుందా? దా.... నా దగ్గిరికి రా .... నువ్వా నా దగ్గరకు రావా? నువ్వా నన్ను ముట్టుకోవా? ఇంకా ఈ దురాచారం పోలేదా? అయితే. నేనే నిన్ను ముట్టుకుంటాను. ముద్దెట్టుకుంటాను. నువ్వు ప్రధానివి.... నేను ఉప ప్రధానిని.... ఉప ప్రధానిని. రా....రా....


"లేవద్దు బాబూ ...దిగొద్దు కాలు జారు...తుంది. మన రాజ్యాంగంలో ప్రాణాలతో వున్నవాళ్ళే ఓటెయ్యాలిట. చచ్చిన తండ్రి ఆస్తి పిల్లలకు సంక్రమించినట్లు. ఆ ఓటు కూడా పెద్దకొడుక్కి ఎందుకు దక్క కూడదు? అన్నీ మార్చుకున్నాం- కానీ ఇది మాత్రం మార్చుకోడం మర్చిపోయాం. నేను చాలా దూరం నుంచి పరిగెత్తుకు వచ్చాను. దారిలో తల పగిలినా లెక్క చేయలేదు. నెత్తురు కారుతుండగానే రావాలనుకున్నాను. డాక్టర్లు రానీయలేదు. ఇదిగో డాక్టర్ సర్టిఫికేట్-మన దేశం. మన భాష. మన సంస్కృతి కాపాడుకుందాం- అవసరం అయితే నా నెత్తురు మళ్ళీ ధారపోసయినా సరే—"

"బ్రదర్! మనదీ మనదీ ఓ వూరే-రా. ఇద్దరం కలిసి మన పరువును కాపాడుదాం-చుట్ట నీలాగ నేనూ చిన్నప్పుడు కాల్చేవాడిని- ఆ వాసనకి జనం చేరడం లేదని మానేశా- పైగా. ఈ ప్రెస్సుకి నప్పదు. అయినా రాత్రులు లైట్లు ఆర్పేసి కాలుస్తా-ఒక్కడినే కూచుని. ఈ ఢిల్లీ సింహాసనం ఎప్పుడూ ఇక్కడి వాళ్ళకేనా? ఆ అర్హత మనకు లేదా? రా.... నేను ఎక్కుతా. కావాలంటే. నిన్ను పక్కన కూచోబెట్టుకుంటా- నేను ప్రధాని.... నువ్వు "కో ప్రధాని"- ఆ. ఒద్దులే ఇప్పుడవన్నీ ఎందుకు? తర్వాత చూసుకుందాం.

ముందు తలుపు తెర్చి దమ్ము దులుపుకుందాం రా".

"నా ప్రమాణాలు నీకు తెలుసు-ప్రధాని అయితేగాని శిరోముండనం చేయనని నేనెన్ని సార్లు ప్రతిజ్ఞలు చేశాను! నా గెడ్డం చూడు

# విజ్ఞానవాహిని




నిశ్శబ్దం....

అంతరిక్షం—

ద్రవ్యరాశి....

మహావిస్ఫోటనం!

అదిగో- ఆదిమ సూర్యుడు—

ఇది ఆనాడు—అంటే కోటాను కోట్ల సంవత్సరాల క్రితం జరిగిన ఒక అనూహ్య ఖగోళ హేల. కాలం గడిచింది. సూర్యుడు పుట్టి అప్పటికి పదివేల యేళ్ళు నడిచాయి. అతని చుట్టూ వలయాలలో తిరుగుతున్న ఆదిమ రోదసి ధూళి శకలాలుగా. ఆ శకలాలు దగ్గరై గ్రహాలుగా పరిణామం చెందాయి. ఆ క్రమంలో మొదట పుట్టింది శుక్రగ్రహం. ఆపై ఇరవై వేల యేళ్ళకు బుధుడు. భూమి ఆవిర్భవించాయి. ఆతర్వాత లక్షల సంవత్సరాలకు బృహస్పతి వంటి పెద్ద గ్రహాలు ఏర్పడ్డాయి.

ఇదంతా సౌర కుటుంబం కథ.

రష్యన్ శాస్త్రవేత్తల బృందం డాక్టర్ తిమూర్ ఇనోవ్ నాయకత్వంలో కంప్యూటర్ ద్వారా యీ సిద్ధాంతాన్ని సాధించారు. ఇది "బిగ్ బ్యాంగ్" సూత్రాన్ని ధ్రువపరచడమే కాక సౌరకుటుంబం ఆవిర్భావ పరిణామాల చరిత్రపై కొత్తకాంతిని ప్రసరించింది.

అంతరిక్షంలో ఒకానొక నిర్జీవ నీరవ సంధ్య వేళ పెద్ద ప్రేలుడు సంభవించి. ఈ గ్రహ తారకలు యేర్పడ్డాయని "బిగ్—బ్యాంగ్" సిద్ధాంతం చెపుతోంది. అయితే ఈ 'క్రమం' యేమిటి? గ్రహాల "గతి—కక్ష్యలు" యెలా యేర్పడ్డాయి? అనే అనుమానాలకు యీ తాజా పరిశోధనలు సరికొత్త రీతిలో సమాధానాలు యిస్తున్నాయి.

'ఆదిమ సూర్యుని' చుట్టూ చెల్లాచెదురుగా విసిరివేయబడిన "రోదసి ద్రవ్యరాశి" "మేఘాల" వలె ప్రోగయింది. వాటిలోని ధూళి వలయాలుగా యేర్పడింది. అలా తొమ్మిది వలయాలు యేర్పడ్డాయి. అవి సూర్యుని చుట్టూ తిరగసాగాయి. అవే నేటి గ్రహాలకక్ష్యలు. ఆవలయాలలోని రోదసి ధూళి శకలాలుగా. అవి దగ్గరై గ్రహాలుగా ఏర్పడ్డాయి. దీనినిబట్టి ఈనాడు 12 740 కిలో మీటర్లు ఉన్న భూవ్యాసం ఆనాడు కొన్ని లక్షల కిలో మీటర్లు ఉండేదన్నమాట. బృహస్పతి వంటి పెద్ద గ్రహాల వ్యాసం ఆనాడు ఎంత పెద్దదిగా ఉండేదో చెప్పనవసరం లేదు. అలాగే అవి ఏర్పడడానికి లక్షల సంవత్సరాలు పట్టింది.

ఇది గ్రహాల పరిణామచరిత్రలో కొత్త అధ్యాయం. కృత్రిమ ఉపగ్రహాలు సేకరించి పంపిన రోదసి సాంకేతిక సమాచారాన్ని రష్యన్ శాస్త్రవేత్తలు కంప్యూటర్‌కు అందించి దానినుంచి ఈ కొత్త సూత్రాన్ని సాధించారు.

'బిగ్-బ్యాంగ్' సిద్ధాంతాన్ని యిది ధ్రువపరచడమేకాక దాని పరిధిని విస్తృత పరిచింది. ఇది నేటి సంగతి. మరి రేపు-

మనిషి

సూర్యుడు

అంతరిక్షం

ఆలోచన

అలుపటలేని అన్వేషణ!

రంగనాథ్

---

ఎంత పొడుగైపోయిందో! దానిమీద జనం అంతా నడిచి నడిచి నేన్నడవడానికి వీల్లేకుండా చేస్తున్నారు....రా!"

"ఏవయ్యా! ఊటీ అవుట్ డోర్‌లో నాతో నువ్వు ఫొటో తీయించుకున్నావు. గేవకం లేదూ? నా ఆటోగ్రాఫ్ ఫొటో పంపించాను మూడు ఫ్లాపు సినిమాలకి—సినిమాకి పాతిక చొప్పున ఫ్రీ పాసులు పంపాను. నా ఫేన్‌వి గనక అడుగుతున్నా. అన్ని పాత్రలూ వేశాను. ప్రధాని పాత్ర మిగిలిపోయింది! రా... నా పది పిక్చర్ల ఎమౌంటు నీకిచ్చేస్తా ఫుల్ బ్లాక్."

"అమా! నే ముసలాణ్ణే! నా బాడీ ఆగిపోయింది. అయిపోతేనేం? నా పార్ట్లు చూడు. అన్నీ ఇంపోర్టెడే. ఇది నొక్కితే కాళ్ళు కదుల్తాయి.. ఇది నొక్కితే చేతులు. ఇది నొక్కితే మనమాట ఎదటవాడికి వినబడుతుంది.

మన సెక్రటరీ.రాసిన డైలాగులే అనుకో కాని. ఇది నొక్కితే. ఎదుటవాడి మాట మనకు వినబడదు. బలే హాయిగదూ! నేను ప్రెధాన్నయితే. నిన్ను నెలకోసారి అమెరికా పంపుతాను హాయిగా అక్కడే వుండొచ్చు. ఇక్కడ కన్న బాగుంటుంది నేనుండి ఒచ్చాను గదా?"

"వీడిలా దారికి రాడండి. కాళ్ళు మీరు పట్టండి. చేతులు నే పడతా" కింకకి తోసేద్దాం దాంతో ఛస్తాడు.. ఓటుతో కైలాసం వెళ్ళమనండి.

"అయ్య బాబోయ్. ఆగండి నా బేలట్ కాగితం రీలరు నా తలకిందే వుంది- దాన్ని కిందకి ఇసిరేస్తా. ఎవడికి దొరికితే ఆడి పేరు మీద ముద్రేసుకోండి" అని జోరుగా విసిరాడు.

గాలి దక్షిణానికి వీస్తోంది- ఆ కాగితం గాలికి ఎగిరిపోతోంది. భావి ప్రధానులు దాన్ని చూస్తూ, నేల మీద పరుగెడుతున్నారు. ఒకర్ని ఒకరు తొక్కుతున్నారు. అయినా ఆగడం లేదు. లక్ష్యాన్ని విస్మరించడం లేదు. వచ్చి వచ్చి ఆ కాగితం సముద్రం దగ్గరకు చేరే సమయానికి అంచు ఓ అదృష్టవంతుడికి దొరికింది- కాని అతని పేరు అక్కడ లేదు. లాగాడు. లాగాడు. అంతా లాగడం మొదలెట్టారు- లాక్కుంటున్నారు. చించుకుంటున్నారు. కరుచుకుంటున్నారు. ఒకటే గోల. ఒకర్ని ఒకరు తరుముకుంటూ కాగితాల కోసం పరుగెడుతున్నారు. రాళ్ళు తెలియటం లేదు. ముళ్ళు తెలియటంలేదు- నీళ్ళు తెలియడం లేదు. పరుగెడుతున్నారు పరుగెడుతూనేవున్నారు.

ఓటరు మహాశయుడు మాత్రం హాయిగా నవ్వుకుని. సింహాసనం దులుపుకుని ఠీవిగా కూచుని. ఏకసింహాసనాధిపత్యాన్ని శకశకాలు కాపాడతానని ప్రమాణం చేశాడు.

కరతాళ ధ్వనులు వినబడ్డాయి-

కాస్సేపటికి ఆకాశవాణి వినబడుతోంది.

"ఎన్నికల అనంతరం ప్రాణాలతో నిలబడిన ఏకైక భారతీయుడు నిజాయితీల నిరాడంబరయ్య- అత్యంత నిరాడంబరంగా ప్రధాన పదవీ ప్రమాణం స్వీకరించుకున్నారని" బీబీసీ నించి వార్త వినిపించి ఆగిపోయింది.

"ఎవరా రేడియో ఆపేసింది- ఆన్ చెయ్యండి"

"రేడియో అమ్మేసి నెల్లాళ్లైంది. కరెంట్ పోయి గంటన్నరైంది. లేవండి మీ పగటికలలూ మీరూను- మొహం కడుక్కురండి. కాఫీ తాగుదురుగాని" అంటూ లక్ష్మి వంటింట్లోంచే అరిచింది.

"పగటి కల కాదు లక్ష్మీ!

ఎన్నికల కలలు

ఎన్నికల కలకలలు!

✱